నేడు డిఇఒ కార్యాలయం వద్ద స్కూల్ స్వీపర్ల ధర్నా

ప్రజాశక్తి - ఏలూరు

మున్సిపల్ స్కూల్ స్వీపర్లకు రావాల్సిన నాలుగు నెలల బకాయి జీతాలు వెంటనే ఇవ్వాలని కోరుతూ మార్చి ఒకటో తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు డిఇఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ స్కూల్ స్వీపర్ల యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు బి.సోమయ్య, అధ్యక్షులు జె.స్వాతి, కార్యదర్శి సిహెచ్.విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ స్కూల్ స్వీపర్లు నాలుగు నెలలుగా జీతాల్లేక అనేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. మున్సిపాల్టీలోని విద్యాశాఖను ప్రభుత్వ విద్యాశాఖకు బదిలీ చేశారని, అప్పటి నుండి స్కూల్ స్వీపర్లకు జీతాల్లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. తక్షణమే మున్సిపల్ స్కూల్స్ స్వీపర్లకు బకాయి జీతాలు ఇవ్వాలని అధికారులను కోరారు. నాలుగు నెలల బకాయి జీతాల కోసం బుధవారం డిఇఒ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో నగరపాలక సంస్థ పాఠశాల స్వీపర్లలందరూ పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

వైసిపిలో 'ఎంఎల్‌సి' టెన్షన్..!

ఏకగ్రీవం కాకుండా ఫలించిన టిడిపి వ్యూహం

స్వతంత్ర అభ్యర్థులు నలుగురు టిడిపి అనుకూలురే

వైసిపికి అధిక ఓట్లు ఉన్నప్పటికీ లోలోన గుబులు

టిడిపి, జనసేన ఒక్కటిగా ఎత్తుగడలు

క్యాంపు రాజకీయాల వైపు వైసిపి ఆలోచనలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

అధికార వైసిపికి ఎంఎల్‌సి ఎన్నికల టెన్షన్ పట్టుకుంది. స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి రెండు స్థానాలను ఏకగ్రీవంగా సొంతం చేసుకోవాలనే ఎత్తుగడ బెడిసి కొట్టడంతో మంత్రులు, ఎంఎల్‌ఎలు తలలు పట్టుకుంటున్నారు. ఎంఎల్‌సి ఎన్నికలు ఏకగ్రీవం కాకుండా టిడిపి వేసిన ఎత్తుగడ ఫలించడంతో ఒక్కసారిగా రాజకీయ పరిస్థితులు మారాయి. రెండు ఎంఎల్‌సి ఎన్నికల స్థానాలకు సంబంధించి ఆరుగురు అభ్యర్థులు బరిలో నిలిచారు. వీరిలో ఇద్దరు వైసిపి, నలుగురు టిడిపి అనుయాయులు. మార్చి 13న ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ జరగనుంది. జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ఈ ఎన్నికల్లో ఓటుహక్కు ఉపయోగించుకోనున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 1,105 మంది స్థానిక ప్రజాప్రతినిధులు ఓటర్లుగా ఉన్నారు. వీరిలో వైసిపి ప్రజాప్రతినిధులు 870 మంది ఉండగా టిడిపి, జనసేన, ఇతరులు కలిపి 235 మంది వరకూ ఉన్న పరిస్థితి నెలకొంది. అత్యధిక ఓటర్లు కలిగిన వైసిపికే రెండు ఎంఎల్‌సి స్థానాలు సొంతం కానున్నాయి. ఎన్నికల పోరు అనివార్యం కావడంతో పరిస్థితులు ఏవిధంగా మారుతాయోననే భయం వైసిపిని వెంటాడుతోంది. టిడిపి ప్రత్యక్షంగా అభ్యర్థులను పోటీలోకి దింపకపోయినా వెనకుండి నడిపిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది.

అసంతృప్తి కొంప ముంచుతుందా..?

వైసిపి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల్లో ప్రభుత్వం, పార్టీ తీరుపై సైతం అసంతృప్తి ఉన్నట్లు అంతా అంచనా వేస్తున్నారు. పంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడం, ప్రజాప్రతినిధులకు పెద్దగా గౌరవం లభించకపోవడం వంటి అనేక కారణాలు ఉన్నట్లు చెబుతున్నారు. ఈ అసంతృప్తిని తమవైపు తిప్పుకుని వైసిపిని దెబ్బకొట్టాలని టిడిపి, వైసిపి ఎత్తుగడలు వేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ఎంఎల్‌సి ఎన్నికల్లో మొదటి, ద్వితీయ ఓట్లు ప్రాధన్యత ప్రాతిపదికన ఎన్నికలు జరగనున్నాయి. దీంతో మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలవాలంటే 553 వరకూ ఓట్లు రావాల్సి ఉంటుంది. టిడిపి, వైసిపి, ఇతరుల ఓట్లు దాదాపు 235 వరకూ ఉన్నాయి. మరో 320 ఓట్లు సాధించగలిగితే గెలిచే అవకాశం ఉంటుంది. ఒకవేళ కొంతమేర మొదటి ప్రాధాన్యత ఓట్లు తగ్గినా ద్వితీయ ప్రాధాన్యత ఓటు సాధించినా పరిస్థితులు తారుమారవుతాయని అంచనా వేస్తున్నారు. దీనికి తగినట్లుగా ప్రతిపక్ష నాయకులు పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. టిడిపి సానుభూతిపరులు నలుగురు బరిలో ఉండటంతో ఏవిధంగా ముందుకు సాగుతారనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. ఒకరిని మాత్రమే పోటీదారునిగా ముందుకు తీసుకొచ్చే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. గతంలో జరిగిన ఎంఎల్‌సి ఎన్నికల్లో మేకా శేషుబాబు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. అదే విధమైన వ్యూహాన్ని టిడిపి, జనసేన ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. వైసిపి స్థానిక ప్రజాప్రతినిధులను తమవైపు తిప్పుకునేవిధంగా వ్యూహాలు రచిస్తున్నట్లు సమాచారం.

క్యాంపు రాజకీయాలపై వైసిపి ఆలోచన..?

ఎంఎల్‌సి ఎన్నికలు అనివార్యం కావడంతో వైసిపి క్యాంపు రాజకీయాల వైపు ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. స్థానిక ప్రజాప్రతినిధులు చెదిరిపోకుండా ముందుగానే సమీకరించి ఒకచోట ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెబుతున్నారు. ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి స్థానిక ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించడం, ఓటు ఎలా వేయాలో చెప్పడంతోపాటు ఏఒక్కరూ చెదిరిపోకుండా చేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఎంఎల్‌సి ఎన్నికలు రసవత్తరంగా మారుతున్న పరిస్థితి నెలకొంది. స్వతంత్ర అభ్యర్థులు గెలవకపోయినా ఓట్లు చీల్చగలిగితే వైసిపికి ఎదురుదెబ్బ తగిలినట్లుగానే ప్రతిపక్షాలు భావిస్తున్నాయి. ఓట్లు చీలకుండా వైసిపి మంత్రులు, ఎంఎల్‌ఎలు తమ వ్యూహాలకు మరింత పదును పెడుతున్నట్లు తెలుస్తోంది.

ఎర్రకాలువ మిగులు భూములు పేదలకివ్వాలి

నేతలు, పేదలపై నిర్బంధం తగదు

సిపిఎం

ప్రజాశక్తి - ఏలూరు

ఎర్రకాలువ మిగులు భూములను భూమిలేని పేదలకు, ఆదివాసీలకు, దళితులకు ప్రభుత్వం ఇవ్వాలని, పోరాటం చేస్తున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలపై నిర్బంధం వీడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం ఎర్రకాలువ మిగులు భూములు భూస్వాముల నుండి తీసుకుని అర్హులైన పేదలకు సాగుకు ఇవ్వాలని పోరాటం చేసిన వారిలో తొమ్మిది మందిపై భూస్వాములు కేసు పెట్టడాన్ని, సిపిఎం టి.నర్సాపురం మండల కార్యదర్శి టి.సత్యనారాయణను మంగళవారం ఉదయం అరెస్టు చేసి షరతులపై విడుదల చేయడాన్ని రవి తీవ్రంగా ఖండించారు. ఇప్పటికే పలు దఫాలుగా ఇరిగేషన్, తహశీల్దార్, కలెక్టర్ వంటి ఉన్నతాధికారులకు ఎర్రకాలువ, మిగులు భూములు అర్హులైన పేదలకు, ఆదివాసీలకు, దళితులకు పంచాలని వినతిపత్రాలు అందించినా ఫలితం లేదని పేర్కొన్నారు. ఇది ప్రభుత్వ భూమి, అంతేకాకుండా ముంపు భూమి కాబట్టి మీకు ఇవ్వడం సాధ్యం కాదని చెబుతున్నారని తెలిపారు. ఎర్రకాలువ కోసం 35 సంవత్సరాల క్రితం అప్పటి భూయజమానులు ప్రభుత్వానికి తమ భూములు అప్పగించి నష్టపరిహారం తీసుకున్నారని, ఆ వచ్చిన డబ్బుతో వేరేచోట భూములు కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్నారని తెలిపారు. ఎర్రకాలువ మిగులు భూములు పేదలకు ఇవ్వడానికి అవకాశం లేదని చెబుతున్న ఇరిగేషన్ వారు ఇప్పుడు భూస్వాములతో చలనాలు కట్టించుకుని ఆ భూముల్లో పామాయిల్, కొబ్బరి, కోకో, వరి వంటి పంటల సాగుకు ఏవిధంగా అవకాశం ఇచ్చారని ప్రశ్నించారు. అందుకే సిపిఎంగా ఎర్రకాలువ మిగులు భూముల్లో పేదలకు, ఆదివాసీలకు, దళితులకు సాగు చేసుకునే హక్కు ఉందని, వారికి అవకాశం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. భూమి కోసం ఆందోళనలు చేస్తున్న వారిపై కేసులు పెట్టి, నిర్బంధాన్ని ప్రయోగించి భయభ్రాంతులకు గురి చేయడం సరికాదని పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం జరిగిన ఆందోళన సందర్భంగా భూస్వాములు పెట్టిన కేసులోని తొమ్మిది మందిని అప్పగించాలని, లేనిపక్షంలో సిపిఎం మండల కార్యదర్శి టి.సత్యనారాయణను తిరిగి అరెస్టు చేసి జైలుకు పంపుతామని బెదిరించడం సరికాదని పేర్కొన్నారు. సిపిఎం అరెస్టులకు, కేసులకు, నిర్బంధానికి బెదిరిపోదని, పేదలు, ఆదివాసీలు, దళితుల పక్షంగా నిలబడి వారికి న్యాయం జరిగే వరకు పోరాడుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు ఈ విషయంలో స్పందించి ఎర్రకాలువ మిగులు భూములు భూస్వాముల నుండి స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు, ఆదివాసీలకు, దళితులకు పంచాలని, సాగుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

సరిహద్దులో ప్రత్యేక నిఘా : ఎస్‌పి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

అంతర్ రాష్ట్ర సరిహద్దులో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు ఎస్‌పి రాహుల్ దేవ్ శర్మ తెలిపారు. మంగళవారం ఆయన జీలుగుమిల్లి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణాన్ని సందర్శించారు. పలుకేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీలుగుమిల్లి రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో సరిహద్దు గుండా నిరంతరం పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. సరిహద్దు గుండా గంజాయి, మద్యం అక్రమ రవాణా, నాటు సారా వంటివి వెళ్లకుండా చర్యలు చేపడుతున్నామన్నారు.

27, 28 తేదీల్లో గిరిజన సంఘం జిల్లా మహాసభ

జయప్రదానికి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మండలంలోని జగన్నాథపురంలో మార్చి 27, 28 తేదీల్లో జరిగే గిరిజన సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రవి అన్నారు. మంగళవారం దిబ్బగూడెం గ్రామంలో కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఏజెన్సీలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన చట్టాలను కాలరాస్తున్నాయని విమర్శించారు. ఐదో షెడ్యూల్ ప్రాంతంలోని గిరిజనులకు రక్షణగా ఉన్న 1/70, ఎల్‌టిఆర్, పీసా చట్టాలకు తూట్లు పొడుస్తూ జీలుగుమిల్లి మండల కేంద్రంలో మోడీ ప్రభుత్వం అదానీ, బడా కార్పొరేట్ సంస్థలకు గిరిజన భూములను దోచిపెట్టేందుకు తుపాకుల ఫ్యాక్టరీ నిర్మాణానికి భూములను కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. దానికి సంబంధించి ఇప్పటికే గుట్టుచప్పుడు కాకుండా సర్వేలను నిర్వహిస్తున్నారని తెలిపారు. గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తెల్లం దుర్గారావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో పీసా చట్ట ప్రకారం గ్రామసభ, ప్రజల అభిప్రాయం లేకుండా భూసేకరణ చేయడం చట్టవిరుద్ధమని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ప్రాంతంలో ఉన్న భూభాగాన్ని అదానీకి అప్పగించడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ధర్ముల రమేష్, రైతు సంఘం మండల కార్యదర్శి సిరిబత్తుల సీతారామయ్య, నేతలు గుజ్జు నాగేంద్ర, తోడెం మునియ్య, గుండె గంగరాజు పాల్గొన్నారు.

'వైసిపి విజయానికి కృషి చేయాలి'

ప్రజాశక్తి - ఉంగుటూరు

అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలను ఇప్పటి వరకూ పట్టించుకోలేదనే ఆవేదన గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల నియామకాలతో తీరనున్నాయని, వచ్చే ఎన్నికల్లో వైసిపిని అఖండ మెజార్టీతో గెలిపించాలని పలువురు పార్టీ నేతలు పిలుపునిచ్చారు. మండలంలో గృహసారథులతో, సచివాలయ కన్వీనర్లతో ఆత్మీయ సమావేశాలు మంగళవారం ఉంగుటూరు, నారాయణపురం గ్రామాల్లో వేర్వేరుగా జరిగాయి. ఉంగుటూరు కమ్మ కల్యాణ మండపంలో 11 గ్రామాలకు, నారాయణపురం లయన్స్ క్లబ్‌లో ఐదు గ్రామాలకు చెందిన గృహసారథులు, సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లతో ఎమ్మెల్యే పుప్పాలవాసుబాబు సమావేశం నిర్వహించారు. ఆయా సమావేశాలకు పార్టీ మండల కన్వీనర్ మరడ వెంకట మంగారావు అధ్యక్షత వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 45 వేల మంది సచివాలయ కన్వీనర్లు, 5.20 లక్షల మంది వాలంటీర్లతో సైన్యంలా జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని విజ్ఞప్తి చేశారు. సచివాలయ కన్వీనర్ల మండల జెసి, ఉంగుటూరు-1 ఎంపిటిసి డాక్టర్ పెనుగొండ బాలకృష్ణ మాట్లాడుతూ పార్టీ విజయానికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మరడ మంగారావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రతీ ఇంటికి వెళ్లి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు కొరిపల్లి జయలక్ష్మి, మాజీ ఎఎంసి ఛైర్మన్ మరడ రమావతి, పలు అనుబంధ కమిటీల నాయకులు దొంతంశెట్టి సత్యనారాయణ, మందా జయలక్ష్మి, పుప్పాల గోపీ, నారాయణపురం సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్‌పర్సన్ పాపారావు బాబ్జీ, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

కళింగ వెల్ఫేర్ అండ్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌కు చేదు అనుభం

కళింగ వేల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఉంగుటూరు మండలం రావులపర్రుకు చెందిన మూల కల్యాణిని (ఈమె రావులపర్రు వాలంటీర్ కూడా) వేదికమీదకు పిలవలేదని, కార్పొరేషన్ డైరెక్టర్‌ను కూడా గౌరవించలేదని పలువురు వ్యాఖ్యానించారు. దీంతో మనస్తాపంతో కల్యాణి భర్త, వైసిపి నేత సురేష్ సభ నుంచి వెళ్లిపోయారు.

చీరకట్టులో విద్యార్థులు

ఉత్సాహభరితంగా సన్‌రైజ్-2023

ఆగిరిపల్లి : పోతవరప్పాడు ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ సదస్సు సన్‌రైజ్-2023 సందర్భంగా రెండోరోజ మంగళవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అంబరాన్నంటాయి. జాతీయ సదస్సులో భాగంగా తెలుగమ్మాయి, తెలుగబ్బాయి పోటీల్లో విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి తెలుగుతనం ఉట్టిపడేలా చూపరులను ఆకట్టుకున్నారు. కూచిపూడి నృత్యం, జానపద నృత్యాలు, సినీగేయ పాటలతో ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నాగభాస్కర్, డైరెక్టర్ రోశయ్య, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డి.కైలాసరావు, కెవి.సాంబశివరావు, డి.సునీత, ఎన్.సాంబశివరావు పాల్గొన్నారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎంఎల్‌సి ఎన్నికలు

పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు

సమీక్షా సమావేశంలో రిటర్నింగ్ అధికారి, జెసి పి.అరుణ్‌బాబు

ప్రజాశక్తి - ఏలూరు

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ అంశంపై మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారి, జెసి పి.అరుణ్‌బాబు నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి మ్యాన్‌పవర్, శిక్షణ, ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ పేపర్లు, రవాణా నిర్వహణ, బ్యాలెట్ బాక్సుల ప్రొక్యూర్‌మెంట్, మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్, ఎంసిఎంసి అమలు, ఎలక్ట్రోరల్‌రోల్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్, మైక్రోఅబ్జర్వర్స్ నియామకం, శాంతిభద్రతలు, కమ్యూనికేషన్ ప్లాన్ తదితర అంశాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా అరుణ్‌బాబు మాట్లాడుతూ పశ్చిమగోదావరి స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి శాసనమండలికి ఇద్దరు సభ్యుల ఎన్నికకు సంబంధించి ఆరుగురు అభ్యర్థులు పోటీలో ఉన్నారన్నారు. మార్చి 13న ఎన్నికల నిర్వహణకు ఏలూరు, జంగారెడ్డిగూడెం, కొవ్వూరు, భీమవరం, నర్సాపురం కేంద్రాల్లో పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మార్చి 16న కౌంటింగ్ జరుగుతుందన్నారు. ఈ ఎన్నికల్లో 1105 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకుంటారని, పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాట్లను సంబంధిత సబ్ కలెక్టర్లు, ఆర్‌డిఒలు ముందస్తుగా పరిశీలించాలన్నారు. ఎన్నికల సామగ్రి పంపిణీ, రిసెప్షన్, కౌంటింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను కూడా పరిశీలించాలన్నారు. నిర్దేశిత సమయంలో ఎన్నికల సామగ్రి తరలింపు, బ్యాలెట్ పేపర్ల ముద్రణ పూర్తి చేయాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం, నియమావళిని ఉల్లఘించడం వంటి వాటిపై గట్టి నిఘా ఉంచాలన్నారు. 48 ఫ్లయింగ్ స్క్వాడ్స్ పూర్తిస్థాయిలో పని చేయాలన్నారు. అవసరమైన చోట్ల చెక్‌పోస్టులను ఏర్పాటు చేయాలని, అక్రమ మద్యం రవాణాను నిరోధించేందుకు గట్టినిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. బ్యాలెట్ ముద్రణలో నాణ్యతతోపాటు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన కొలతల మేరకు ముద్రించాలన్నారు. బ్యాలెట్ పేపర్లను పటిష్టమైన బందోబస్తు నడుమ సంబంధిత పోలింగ్ కేంద్రాలకు పంపాలన్నారు. ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూముకు చేర్చడంలో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. అభ్యర్థులకు ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించాలన్నారు. ఓట్ల లెక్కింపుపై సంబంధిత సిబ్బందికి నమూనా బ్యాలెట్ పేపర్లతో శిక్షణ అందించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి సంబంధిత సబ్ కలెక్టర్, ఆర్‌డిఒలు ఆయా ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లతో ఒకరోజు సమావేశం నిర్వహించాలన్నారు. బ్యాలెట్ బాక్సులను ప్రత్యక్షంగా పరిశీలించాలని డ్వామా పీడీని ఆదేశించారు. సమావేశంలో ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా రెవెన్యూ అధికారులు, ఎవిఎన్ఎస్.మూర్తి, కె.కృష్ణవేణి, ఎస్ఇబి ఎఎస్‌పి ఎన్.సూర్యచంద్రరావు, ఏలూరు, భీమవరం ఆర్‌డిఒలు కె.పెంచలకిషోర్, డి.రాజు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎన్.బాలకృష్ణన్, ఏలూరు మున్సిపల్ కమిషనర్ ఎస్.వెంకటకృష్ణ, ఆర్‌టిఒ కె.శ్రీహరి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జివివి.సత్యనారాయణ, డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, డ్వామా పీడీ డి.రాంబాబు, డిఐపిఆర్ఒ ఎస్.భవాని, డిఇఒ ఎన్‌వి.రవిసాగర్, డిఐఒ జివిఎస్ఆర్.శర్మ, కలెక్టరేట్ ఎఒ రమాదేవి, ఏలూరు తహశీల్దారు ఎస్.సోమశేఖర్ పాల్గొన్నారు.

అసైన్‌మెంట్ కమిటీని రద్దు చేయాలి

ఎపి వ్యకాస జిల్లా కమిటీ

ప్రజాశక్తి - ఏలూరు

భూముల పరిరక్షణ పేరిట ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వ అసైన్‌మెంట్ కమిటీని రద్దు చేయాలని, పేదల భూములకు రక్షణ కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం సంఘం జిల్లా కమిటీ సమావేశం స్థానిక అన్నే భవనంలో జిల్లా అధ్యక్షులు ఎం.జీవరత్నం అధ్యక్షతన జరిగింది. రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తుందన్నారు. జిల్లాలో ఎర్రకాలువ మిగుల భూముల కోసం పేదలు ఏడేళ్లుగా పోరాటం చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. మిగులు భూములు పేదలకు పంచాల్సిన ప్రభుత్వం, రాజకీయ నేతల కనుసన్నల్లో ఇరిగేషన్ అధికారులు భూస్వాములకు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. సంఘం ఆధ్వర్యంలో భూములు సాగు చేస్తున్న వారిపై అక్రమ కేసులు కట్టి పేదలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరిగేషనన్ అధికారులు పేదల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని, భూస్వాములకు అనుకూలంగా మాట్లాడుతూ దళిత, గిరిజన ప్రజలందరికీ అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

దెందులూరు మండలం దోసపాడులో గత పాతికేళ్లుగా విజయవాడకు చెందిన స్థానికేతర భూస్వాములు దేవినేని బాజీప్రసాద్, ఆయన బినామీలు బంగారం పండే వ్యవసాయ భూములను, అసైన్‌మెంట్, సీలింగ్ భూములను అక్రమంగా రొయ్యల చెరువులు తవ్వి పంట భూములను ధ్వంసం చేశారని మండిపడ్డారు. దీనిపై జిల్లా, మండల రెవెన్యూ శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం పేదలకు అన్యాయం చేయడమే అవుతుందన్నారు. ఉపాధి హామీ చట్టానికి బిజెపి ప్రభుత్వం మంగళం పాడే ప్రయత్నం చేస్తుందని, ప్రతి సంవత్సరం నిధులు తగ్గిస్తూ ఉపాధి కూలీల ఉసురు తీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జిల్లాలో ఉపాధి కూలీల వేతనాలు నెలలు తరబడి పెండింగులో ఉన్నాయని, ఆ వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎ.రవి, టి.ముత్యాలమ్మ, సహాయ కార్యదర్శులు ఎస్.మహంకాళి, సత్యనారాయణ, నాయకులు ఎల్లమ్మ, మాధవ, సీత, సత్యనారాయణ పాల్గొన్నారు.

కుక్కల నిర్మూలనకు చర్యలు

కౌన్సిల్ సమావేశంలో తీర్మానం

ప్రజాశక్తి - నూజివీడు

కుక్కల నిర్మూలనకు తక్షణం చర్యలు చేపట్టాలని మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేసింది. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గ అధ్యక్షతన సాధారణ సమావేశం మంగళవారం నిర్వహించారు. పట్టణంలో కుక్కల బెడదపై మున్సిపల్ వైస్‌ఛైర్మన్ పగడాల సత్యనారాయణ, కో ఆప్షన్ సభ్యులు రామిశెట్టి మురళీ, కౌన్సిలర్ నవుడు నాగమల్లేశ్వరరావు సమావేశంలో కౌన్సిల్ దృష్టికి తెచ్చారు. పట్టణంలోని 32 వార్డులలో వెయ్యి కుక్కలకు పైగా ఉన్నాయని, కుక్కలకు కుటుంబ నియంత్రణ చేపట్టాలని కొందరు కౌన్సిల్ దృష్టికి తెచ్చారు. పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా బెల్టులు ఏర్పాటు చేయాలని సభ్యులు తీర్మానం చేశారు. వీధి కుక్కలను సుధూర ప్రాంతాలకు తీసుకెళ్లి విడిచిపెట్టాలని తీర్మానించారు. పట్టణంలో పలుచోట్ల వ్యాపార స్థలాలు కాకపోయినప్పటికీ గజం రూ.19 వేలు వంతున రిజిస్ట్రేషన్ ఛార్జీలు పడుతున్నాయని, దీనికి అనుగుణంగా పన్ను వసూలు చేస్తున్నారని, దీనిపై పూర్తిస్థాయిలో సర్వే చేపట్టి సమస్య పరిష్కరించాలని మున్సిపల్ వైస్‌ఛైర్మన్ అధికారులను కోరారు.

బిడ్డకు జన్మనిచ్చిన కొద్దిసేపటికే మృత్యుఒడికి

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

పండంటి బిడ్డకు జన్మనిచ్చిన కొద్దిసేపటికే ఆ తల్లి ప్రాణాలొదిలింది. పుట్టిన బిడ్డను తనివితీరా చూడకుండానే ఆమె మృతిచెందని పలువురిని కలచివేసింది. ఈ ఘటనకు సంబంధించి బంధువులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని తాడతోట గ్రామానికి చెందిన రామలక్ష్మి(36) పిహెచ్‌సి వైద్యురాలిగా పనిచేస్తోంది. నిండు గర్భిణీ కావడంతో ప్రసవ నిమిత్తం రాజమండ్రి జిఎస్ఎల్ ఆసుపత్రికి ఇటీవల వెళ్లారు. మంగళవారం ఉదయం ఆమెకు పురిటినొప్పులు రావడంతో ఆపరేషన్ చేసి ప్రసవం చేశారు. ఆమె మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే డెలివరీ అయిన కొద్దిసేపటికి ఛాతీలో విపరీతమైన నొప్పి వచ్చి ప్రాణాలు కోల్పోయింది. రక్తంలో ఉమ్మ నీరు కలవడం వల్ల రక్త నాళాల్లో బ్లాక్స్ ఏర్పడి ఊపిరితిత్తుల సమస్య వచ్చి మృతిచెందిందని వైద్యులు తెలిపారు. అలాగే పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్లు చెప్పారు.

ఘనంగా సైన్స్ దినోత్సవం

ఆకట్టుకున్న విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలు

ప్రజాశక్తి - ఏలూరు

స్థానిక పడమర వీధిలోని లిటిల్‌బడ్స్ స్కూల్లో సైన్స్ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులు తయారు చేసిన సైన్స్ నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వీరిలో కొందరు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. ఉపాధ్యాయులు సైన్స్ ప్రాధాన్యత గురించి, శాస్త్రవేత్తల గురించి, వారు సాధించిన నోబెల్ బహుమతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్స్, ఇన్‌ఛార్జిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఏలూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సెట్‌వెల్ జిల్లా కార్యాలయం వారు సంయుక్తంగా కళాశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు, వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు డాక్టర్ గుత్తా గిరిబాబు మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్‌పట్ల అవగాహన కలిగి మంచి ఆవిష్కరణలు చేసే దిశగా ప్రయత్నం చేయాలని సూచించారు. ముఖ్యఅతిథిగా సెట్‌వెల్ సిఇఒ ఎమ్‌డి.మెహరాజ్ మాట్లాడుతూ నిత్యజీవితంలో జరిగే సంఘటనలను వైజ్ఞానిక దృక్పథంతో చూడడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ కె.అజయ్‌కుమార్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

ముసునూరు:ప్రతీవిద్యార్థి విజ్ఞానవంతులు కావాలని ఎంపిడిఒ జి.రాణీ అన్నారు. మండలంలోని ముసునూరు భారత్ విద్యానికేతన్ పాఠశాలలో ప్రిన్స్‌పల్ కొండేటి శౌరి ఆధ్వర్యంలో సివి.రామన్ పుట్టిన రోజు సందర్భంగా జాతీయ సైన్సు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. లోపూడి ఆశ్చర్య ఇంగ్లీషు మీడయం పాఠశాలలో రూపొందించిన చీకటి నుండి వెలుతురులోకి నడిపించిన మన జీవిత విదానంపై ప్రయోగం అందరినీ ఆకట్టుకుంది. చక్కపల్లిలో శ్రీ చైతన్య ఇంగ్లీషు మీడియం స్కూల్లో ప్రిన్స్‌పల్ మరీదు నాగరాజు ఆధ్వర్యంలో సివి.రామన్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

మండవల్లి : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక నైపుణ్యాలను వెలికి తీయడానికి వైజ్ఞానిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తహశీల్దార్ జనార్ధన్‌రావు ఎంపిడిఒ పి.మల్లేశ్వరి పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుధామ ఫౌండేషన్ ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సంయుక్తంగా ఏర్పాటు చేసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంగళవారం బహుమతులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచి ఎం.జాన్సీ, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులు ఎల్ఎస్.భాస్కరరావు, టి.అప్పారావు, కె.సూర్యారావు, ప్రధానోపాధ్యాయులు జి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఆర్‌విఎల్.నరసింహారావు, శ్యాం, రఘురాం, గ్రంథాలయ అధికారి షేక్ పర్వీన్ పాల్గొన్నారు.

చింతలపూడి :స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సిఐ మల్లేశ్వరరావు, ఎంపిపి రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

ఆగిరిపల్లి : సైన్స్ దినోత్సవం ఆగిరిపల్లి జెడ్‌పి హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన వర్కింగ్ మోడల్స్, హైడ్రాలిక్ బ్రిడ్జ్ ఓపెనింగ్ వైజ్ఞానిక నమూనాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పి.పుష్పలత మాట్లా డుతూ విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవడంతో పాటు నూతన ఆవిష్కరణలపై దృష్టిసారించాలన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్, కృప, అనురాధ విద్యార్థులు పాల్గొన్నారు.

ఏలూరు లిటిల్ బడ్స్ స్కూల్లో

జంగారెడ్డిగూడెం:స్థానిక వికాస్ విద్యాసంస్థల్లో సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన వైజ్ఞానిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. వికాస్‌లో సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వికాస్ డైరెక్టర్ జగన్నాథరావు (జగన్) మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు తమ విద్యాసంస్థలు ఎప్పుడూ ముందుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వికాస్ విద్యాసంస్థల డీన్ సత్యనారాయణ, ఎఒ మోహన్‌రావు, ఎజి ఎం.సురేష్, ప్రిన్సిపల్ దేవిశ్రీ, ఉపాధ్యాయ, అధ్యాపక, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : సర్ సివి.రామన్‌ను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు తమ సృజనాత్మకతకు పదును పెట్టాలని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు చిలుకూరి సుధాకర్ రెడ్డి అన్నారు. జాతీయ సైన్స్ డే సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు సైన్స్ ప్రయోగాలు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ పచ్చిపాల మృత్యుంజయ రాజు, ఉపాధ్యాయులు జ్యోతి బాబు, మధుసూదన్‌రావు, పి.రాంబాబు, టి.జగదీష్, ఎం.శ్రీహరి బాబు పాల్గొన్నారు.

ఉంగుటూరు : నారాయణపురంలోని శ్రీఅరవింద శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విశ్వేశ్వరరావు మాట్లాడారు.

కళ్లెం లేని ఫీజుల దోపిడీ..!

రెచ్చిపోతున్న ప్రయివేటువిద్యాసంస్థలు
అమలుకాని ఫీజుల నియంత్రణ జిఒలు
ఇష్టా రాజ్యంగా వసూలు
ప్రభుత్వ పర్యవేక్షణ కరువు
మానసిక వేదనలో తల్లిదండ్రులు



ప్రజాశక్తి – నూజివీడు

ప్రయివేటు విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీకి కళ్లెం పడటం లేదు. ఏ తరగతికి ఎంత ఫీజులు చెల్లించాలో తెలియని పరిస్థితుల్లో విద్యార్థుల తల్లిదండ్రులు నిలువుదోపిడీకి గురవుతున్నారు. ప్రభుత్వం 2021లో తెచ్చిన ప్రయివేటు స్కూళ్లల్లో ఫీజుల నియంత్రణ జిఒలు 53, 54 కూడా ఎక్కడా అమలుకావడం లేదు. ఈ పరిస్థితుల్లో ఫీజుల వివరాలు తెలియక తల్లిదండ్రులు గందరగోళానికి గరవుతున్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరం ముగింపు దశకు రావడంతో ఫీజుల వేధింపులు మొదలయ్యాయని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూజివీడు పట్టణంతో పాటు మండలంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రముఖ ప్రయివేటు స్కూళ్లు పదికిపైగా ఉన్నాయి. ఏ స్కూల్లోనూ ఫీజుల బోర్డులు బహిర్గతం కాకపోవడం విశేషం. 2022–23 విద్యాసంవత్సరంలో ప్రయివేటు విద్యకు సంబంధించి కోర్సుల ఫీజుల వివరాలను ఇప్పటివరకూ ప్రభుత్వం సైతం వెల్లడించకపోవడంతో ప్రయివేటు విద్యాసంస్థలు ఇష్టానుసారంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నాయి. అడ్మిషన్ ఫీజుల పేరిట రూ.వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. ఫీజుల నియంత్రణ జిఒ ప్రకారం నర్సరీ నుండి నుండి పదో తరగతిలోపు విద్యార్థులకు పంచాయతీల్లో రూ.ఐదు వేల నుండి రూ.12 వేలు, మున్సిపాలిటీల్లో రూ.ఐదు వేల నుండి 15 వేల వరకూ ఉంది. మున్సిపల్ కార్పొరేషన్లలో రూ.ఐదు వేల నుండి రూ.18 వేలుగా ఫీజులు నిర్ధారించారు. ఈ జిఒల ప్రకారం అన్ని స్కూళ్లల్లో ఫీజుల వివరాలకు సంబంధించిన బోర్డులను తప్పని సరిగా నోటీసు బోర్డులో ప్రదర్శించాలి. జిఒలలో చూపిన ప్రకారమే ఫీజులు వసూలు చేయాలి. ట్యూషన్ ఫీజు, పరీక్ష ఫీజు, అది, ఇది అని అదనపు ఫీజుల వసూలుకు పాల్పడకూడదని స్పష్టంగా జిఒలో పేర్కొన్నారు. కానీ ఈ జిఒలు నిబంధనలు ఎక్కడాకూడా అమలుకావడం లేదు. ప్రభుత్వం నుండి కూడా ఈ ఫీజులకు సంబంధించి ఇప్పటి వరకూ ఎలాంటి ప్రకటనా విడుదల చేయకపోవడంతో ప్రయివేటు విద్యాసంస్థల దోపిడీకి అడ్డూఅదుపు లేకుండా పోయింది. అమ్మఒడికి ఆన్‌లైన్ చేసే క్రమంలో ముందస్తు ఫీజులను ముక్కుపిండి వసూలు చేస్తున్నట్లు తెలుస్తుంది. అడ్మిషన్ నెంబర్ పొందాలంటే ఫీజు, ఆన్‌లైన్ చేయాలంటే ఫీజు, పరీక్ష పెట్టాలంటే ఫీజు, సెలబ్రేషన్స్‌లో పాల్గొనాలంటే ఫీజు, అకేషన్స్‌లో పాల్గొనాలంటే ఫీజు ఇలా ప్రతీదానికి ఫీజుల పేరుతో వసూళ్లకు పాల్పడుతున్నట్లు పలువురు తల్లిదండ్రులు వాపోతున్నారు. అదే విధంగా ఫస్ట్ టర్మ్, సెకండ్ టర్మ్, థర్డ్ టర్మ్ ఫీజులు అంటూ వసూలుకు పాల్పడుతున్నారు. ఫీజుల వివరాలు తల్లిదండ్రులకు కూడా తెలపకుండా టర్మ్ ఫీజుల పేరిట ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల కంటే రెండురెట్లకు పైగా ఫీజులను ముక్కుపిండి వసూలు చేస్తున్నట్లు నూజివీడు పట్టణంలో పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఫీజులు కట్టే వరకూ పిల్లలను, తల్లిదండ్రులను మానసికంగా వేధిస్తున్నట్లు పలువురు వాపోతున్నారు.

ఇన్ని ఫీజులు కడుతున్నా ఆయా విద్యాసంస్థల్లో విద్యార్థుల సంఖ్యకు సరిపడు తరగతి గదులుండవు. కనీస సౌకర్యాలు కానరావు. విద్యను బోధించే వారికి కనీస విద్యార్హత ఉండదు. ఉపాధ్యాయులకు బిఇడి, డిఇడితో పాటు టెట్ క్వాలిఫై అర్హత ఉండాలని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఈ నిబంధనలు ఏ మాత్రమూ అమలు కావడం లేదు. అన్ని అర్హతలున్న ఉపాధ్యాయులను నియమిస్తే వారికి జీతాలు అధికంగా చెల్లించాల్సి ఉంటుందనే భావనతో ఆ ప్రయత్నాలకు స్వస్తిపలుకుతున్నారు. ఇంటర్, డిగ్రీ చదివిన వారిని నియమించి రూ.ఐదు వేల నుండి రూ.10 వేల లోపు మాత్రమే వారికి నెలవారీ జీతాలను చెల్లిస్తూ నియమించుకుంటున్నారు. అర్హతలేని ఉపాధ్యాయులతో విద్యాసంస్థలను నిర్వహిస్తూ, ఫీజులను మాత్రం ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నారని పలువురు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ప్రయివేటు స్కూల్స్ నిర్వహణపై ప్రభుత్వం పర్యవేక్షణ చేయకపోవడమే ఈ దోపిడీలకు కారణమని పలువురు చెబుతున్నారు.

పుస్తకాల పేరిట భారీ దోపిడీ

విద్యార్థులు ఏ విద్యాసంస్థలో చదివితే అక్కడే పుస్తకాలు కొనుగోలు చేయాల్సిందే. బయట కొన్న పాఠ్యపుస్తకాలు కానీ, నోట్ పుస్తకాలుగానీ చెల్లవని బహిరంగంగానే చెబుతున్నారు. పుస్తకాల పేరుతో భారీగా విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నారు. నర్సరీకి రూ.వెయ్యి, ఎల్‌కెజి రూ.రెండు వేలు, ఒకటో తరగతికి రూ.మూడు వేలు, ఐదో తరగతికి రూ.ఐదు వేలు, తొమ్మిదో తరగతికి రూ.ఆరు వేలు, పదో తరగతికి రూ.ఎనిమిది వేలు వంతున వసూలు చేస్తున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో నర్సరీ నుండి పదో తరగతిలోపు పుస్తకాలకు రూ.200 నుంచి రూ.రెండు వేల వరకుమాత్రమే అవుతాయి. కానీ ప్రయివేటు స్కూళ్లలో నాలుగైదు రెట్లు అధికంగా విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్నారు. ఈ ఫీజుల గురించి విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరైనా ప్రశ్నిస్తే ఆ తర్వాత విద్యార్థిని ఇబ్బంది పెడతారని పలువురు చెబుతున్నారు. అవసరమైతే టీసీ ఇచ్చి ఇంటికి కూడా పంపేస్తామని బెదిరిస్తున్నట్లు సమాచారం. జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి ప్రయివేటు విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలని, ఫీజులు తెలిపే బోర్డులను విద్యాసంస్థల ముందు ఏర్పాటు చేసే విధంగా చర్యలను తీసుకోవాలని, విద్యార్థుల తల్లిదండ్రులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

మహిళా రక్షణ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి – నూజివీడు రూరల్

సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళా సంరక్షణ కార్యదర్శులు విధుల్లో అప్రమత్తంగా ఉండాలని నూజివీడు డిఎస్‌పి అశోక్‌కుమార్ గౌడ్ సూచించారు. సబ్‌డివిజన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామసచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులకు ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి వారి విధుల గురించి పలుసూచనలు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ముందుగా సమాచారం సేకరించి అధికారులకు తెలియజేయాలన్నారు. బాలికల సంరక్షణ, సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా జరుగుతున్న నేరాల గురించి అవగాహన కల్పించాలని. ఈ సమీక్షాసమావేశంలో నూజివీడు రూరల్ సిఐ అంకబాబు, రూరల్ ఎస్ఐ టి.రామకృష్ణ, మహిళా సంరక్షణ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి : మహిళా పోలీసులు తమ విధుల పట్ల అంకితభావంతో పనిచేయడంతో పాటు మహిళా రక్షణ చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని నూజివీడు డిఎస్‌పి అశోక్‌కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆగిరిపల్లి పోలీస్‌స్టేషన్‌లో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మహిళా పోలీసులకు ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా పోలీసులు తమకు కేటాయించిన గ్రామాల్లోని ప్రజలకు ఫేక్ లోన్ యాప్‌ల గురించి అవగాహన కల్గించాలని, రౌడీషీటర్లను, అనుమానితులను, కేడీలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారి కదలికలను పోలీస్‌స్టేషన్‌లో తెలియపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చంటిబాబు, ఎఎస్ఐ తన్వీర్‌నాయక్, పలువురు మహిళా పోలీసులు పాల్గొన్నారు.

'జలకళ'ను వినియోగించుకోండి

ప్రజాశక్తి – చాట్రాయి

జలకళ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పర్వతాపురం సర్పంచి ఎం.శివరామకృష్ణ, వైసిపి మండల అధ్యక్షులు మిద్దె బాలకృష్ణ అన్నారు. ఈ పథకంలో భాగంగా మంగళవారం పర్వతాపురంలో ఓ రైతు బోరును వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు : దూలం

ప్రజాశక్తి – కైకలూరు

రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపడుతున్నామని శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం మండలంలోని గోపవరంలో గ్రామస్తులతో సమావేశమయ్యారు. గ్రామంలో నిర్మించనున్న 220/33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ స్థలానికి కావాల్సిన అప్రోచ్ రోడ్ నిర్మాణం, పూడికకు సంబంధించి రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఉలిసి వసంతకుమారి, నాయకులు ఉలిసి శ్యాంబాబు, పోలవరపు శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవధాన్యాలతో భూసారం

ప్రజాశక్తి – జీలుగుమిల్లి

ప్రకృతి వ్యవసాయంలో భాగంగా నవధాన్యాలను భూమిలో వేసి దున్నడం వల్ల భూసారం పెరిగి మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉందని ప్రకృతి వ్యవసాయ ట్రైనర్ దాసరి సామ్రాజ్యం అన్నారు. మంగళవారం జీలుగుమిల్లి, తాటియాకులగూడెం పంచాయతీల్లో వ్యవసాయంలో నవధాన్యాల వాడకంపై నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేలలో భూసారం పెంచుకునేందుకు జనుము, జీలుగు పచ్చిరొట్ట ఎరువులే కాకుండా,ఇంకా, 30 రకాల విత్తనాలు భూమిలో వేసి దున్నడం వల్ల భూసారం పెరిగి, మంచి దిగుబడులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి పంచాయతీ ప్రెసిడెంట్ చిర్రి జగదాంబ, సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు బోధా శ్రీనివాస్, బూరుగు ప్రేమ్‌కుమార్, పంచాయతీ సెక్రటరి వీరలక్ష్మి కనకదుర్గ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలతో ముందుకుసాగాలి

ప్రజాశక్తి – నూజివీడు

అంబేద్కర్ ఆశయాలు, లక్ష్యాలకు అనుగుణంగా ప్రతిఒక్కరూ ముందుకుసాగాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ అన్నారు. స్థానిక ఎంఆర్ అప్పారావు కాలనీలో ఏర్పాటు చేసిన ఎంఆర్‌పిఎస్ జెండా ఆవిష్కరణలో సోమవారం ఆయన పాల్గొన్నారు. అనంతరం ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి కృపారావు మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు.

2న భీమడోలు సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి – భీమడోలు

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల రెండో తేదీన నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ రాఘవన్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నిబంధనలకు లోబడి మండల పరిషత్ అధ్యక్షులు కనుమల రామయ్య అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు. ఎంపిటిసిలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు హాజరుకానున్నారని తెలిపారు.

వేద స్పైన్ సెంటర్ ఆధ్వర్యాన ఉచిత వైద్యపరీక్షలు

భీమడోలు:రాజమండ్రి వేద స్పైన్ సెంటర్ వైద్యులు పి.తేజోఫణీంద్ర ఆధ్వర్యంలో వెన్నెముక చికిత్స ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించిన నిర్వాహకులను పూళ్ల గ్రామ సర్పంచి దాయం సుజాత ప్రసాద్ అభినందించారు. పూళ్లలో కల్లి కొండమ్మ, నాగరత్నమ్మ మెమోరియల్ వైద్యశాల వేదికగా మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 320 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు అందజేశారు.

సుందరంగా గురుకుల పాఠశాల ఆవరణ

భీమడోలు:పోలసానిపల్లి బాలయోగి బాలికల గురుకుల పాఠశాల ఆవరణను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు మానవత స్వచ్ఛంద సంస్థ రీజియన్ ఛైర్మన్ దల్లి రామాంజనేయరెడ్డి ముందుకు రావడం అభినందనీయమని మానవత జిల్లా అధ్యక్షులు రామిశెట్టి గంగాధరరావు పేర్కొన్నారు. మానవత ఆధ్వర్యాన గురుకులంలో మంగళవారం మొక్కలు నాటడంతోపాటు, కురెళ్లగూడెంలో ఆ సంస్థ భీమడోలు శాఖ అధ్యక్షులు పచ్చా వెంకటేశ్వరరావు అధ్యక్షతన నెలవారీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమడోలు శాఖ ఛైర్మన్ జి.నూకరాజు పాల్గొన్నారు.

ప్రీతి మృతికారకులను శిక్షించాలి

ప్రజాశక్తి – దెందులూరు

వరంగల్‌లో వైద్య విద్యార్థి ప్రీతి ఆత్మహత్య కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దెందులూరు బిఆర్అండ్‌డి స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు మంగళవారం సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు నిరసన తెలిపారు.

జగనన్న ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

ప్రజాశక్తి – టి.నరసాపురం

జగనన్న ఇళ్ల నిర్మాణాల వేగవంతానికి లబ్ధిదారులు ముందుకు రావాలని హౌసింగ్ పీడీ వేణుగోపాల్ సూచించారు. బొర్రంపాలెంలో రాళ్లగుట్టలతో ఉన్న లే అవుట్‌ను మంగళవారం ఆయన పరిశీలించారు. రాళ్ల గుట్టలు గృహ నిర్మాణాలకు ఇబ్బందికరంగా ఉందని లబ్ధిదారులు ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యంత్రాల సహాయంతో పునాదులు తీయించి గృహ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

నేరాలు – ఘోరాలు

యువకుడు అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి – దెందులూరు

మండల కేంద్రమైన దెందులూరులో యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఎస్ఐ ఇజ్జాపు వీర్రాజు తెలిపిన వివరాల ప్రకారం తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురానికి చెందిన కోలా ఉదయ్ కుమార్(21) జీవనోపాధి నిమిత్తం దెందులూరులోని బేకరీ కం స్వీట్ షాపులో నెల రోజులుగా పనిచేస్తున్నాడు. మంగళవారం తెల్లవారుజామున అతను ఉంటున్న గది వద్ద పిట్టగోడ తలకు బలమైన గాయంతో మృతి చెంది ఉన్నాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్నిపోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఇదిలా ఉండగా ఉదయ్ కుమార్ తల్లిదండ్రులు మాత్రం ఇది ప్రమాదవశాత్తు జరిగిన సంఘటన కాదని తమ కుమారుడు మృతిపై అనుమానాలున్నాయన్నారు. ఈ మేరకు వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మెడకింద రెండు చేతులు పెట్టుకుని ఎలా చనిపోతాడని తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేశారు. అలాగే కాళ్లపైన గాయాలున్నాయని, తమ బిడ్డను హత్య చేశారని కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

ఘనంగా టైలర్స్ డే

ఉంగుటూరు:స్థానిక కమ్యూనిటీ హాలులో గ్రామ టైలరింగ్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం టైలర్స్ డే ఘనంగా నిర్వహించారు. కుట్టు మిషన్ కనిపెట్టిన విలియం హోవ్ చిత్రపటానికి పలువురు టైలర్లు పూలమాలవేసి నివాళులర్పించారు. సీనియర్ టైలర్లు సూర్యకుమారి, షేక్ సత్తార్, షరీఫ్‌ను ఘనంగా సన్మానించారు. ముఖ్యఅతిథిగా వైసిపి జిల్లా అధ్యక్షులు దొంతంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ టైలర్ వృత్తి ఎంతో పవిత్రమైందన్నారు. రెడీమేడ్ దుస్తుల ప్రభావంతో ఆదరణ తగ్గిందన్నారు. ఈ కార్యక్రమంలో టైలర్ల సంఘం గ్రామ అధ్యక్షులు సారిక చల్లారావు, సీనియర్ టైలర్ ముప్పన సత్యనారాయణ పాల్గొన్నారు.

కైకలూరు:దర్జీలను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని శాసన సభ్యులు దూలం నాగేశ్వరావు అన్నారు. స్థానిక ట్రావెలర్స్ బంగ్లాలో మంగళవారం టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అడవి కృష్ణమోహన్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు మహ్మద్ జహీర్ పాల్గొన్నారు.

పథకాలే వైసిపిని గెలిపిస్తాయి : దూలం

ముదినేపల్లి :సిఎం జగన్ పేదల కోసం అమలు చేస్తున్న పథకాలే రానున్న ఎన్నికల్లో వైసిపి విజయానికి కీలకమవుతాయని ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని ఊటుకూరులో మంగళవారం గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమం అధికారులతో కలిసి నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, జెడ్‌పిటిసి సభ్యులు ఈడే వెంకటేశ్వరమ్మ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపిపిలు సిహెచ్. సునీత, రాచూరి రాధా, పార్టీ మండల అధ్యక్షులు మోట్రు ఏసుబాబు, వివిధ శాఖల మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముసునూరు : పార్టీలకతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సిఎం జగన్‌దేనని నూజివీడు ఎంఎల్ఎ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. మంగళవారం మండలంలోని ఎల్లాపురంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్లాపురం వైసిపి నాయకులు జలగం శేషగిరిరావు, పార్టీ మండల అధ్యక్షులు ఎం.నాగమల్లేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యులు సభ్యులు వరికూటి ప్రతాప్, ఎంపిపి రాపర్ల కృష్ణకుమారి పాల్గొన్నారు.

గుండెపోటుతో డాక్టర్ రెడ్డి మృతి

జంగారెడ్డిగూడెం:జంగారెడ్డిగూడెంలో మొట్టమొదటి సర్జన్ డాక్టర్ జంగా బాబూరాజేంద్రప్రసాద్‌రెడ్డి (డాక్టర్ రెడ్డి)(87) గుండెపోటుతో మృతి చెందారు. మంగళవారం మధ్యాహ్నం విజయవాడ ప్రయివేటు ఆసుపత్రిలో ఆయన గుండెపోటుతో మృతిచెందినట్లు బంధువులు తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. రెడ్డి జంగారెడ్డిగూడెం ప్రాంత ప్రజలకు ఆ రోజుల్లో చక్కని వైద్యం అందించి ప్రజల మన్ననలు పొందారని స్థానికులు ఆయన వైద్య సేవలను గుర్తు చేసుకున్నారు. వైద్యులుగానే కాకుండా చంద్రమహల్, తులసి మహల్ సినిమా థియేటర్లు కూడా నిర్మించి సినీ ఎగ్జిబిటర్‌గా ఆయన ప్రస్థానం కొనసాగింది. డాక్టర్ రెడ్డి మృతికి ఉమ్మడి పశ్చిమ వక్ఫ బోర్డ్ మాజీ ఛైర్మన్ షేక్ ముస్తఫా, పలువురు సంతాపం తెలిపారు.

ఆసరా నగదు విడుదల చేయాలని నిరసన

జంగారెడ్డిగూడెం:డ్వాక్రా మహిళలకు ఆసరా నగదు విడుదల చేయాలని పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు ఎస్‌కె.సుభాషిణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్మికసంఘం నాయకులు పసల సూర్యరావు, కె.భాస్కరరావు, రాణి, డి.కుమారి, ఆర్.రత్నం పాల్గొన్నారు.

నర్సింగ్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

ఏలూరు టౌన్:ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు కాకి నాని డిమాండ్ చేశారు. మంగళవారం విద్యార్థులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం నాని మాట్లాడుతూ 2020– 21 విద్యా సంవత్సరంలో బిఎస్‌సి నర్సింగ్ క్లాసులను ప్రభుత్వాసుపత్రి రెండో అంతస్తులో ప్రారంభించారని, అప్పటి నుంచి ఇప్పటి వరకూ రెగ్యులర్ టీచింగ్ ఫ్యాకల్టీ నియమించలేదన్నారు. 300 మంది విద్యార్థులకు కేవలం ఆరు మరుగుదొడ్లు ఉండటం దారుణమన్నారు.

MUNICIPAL CORPORATION, ELURU

Roc. No. TPDG/8/2022/JA (G1)

EXPRESSION OF INTEREST

Eluru Municipal Corporation is proposed to implement the rationalization of Door Numbers for the Town. In this regard it is decided to invite expression of interest (RFP) from the similar experienced Consultants/ Companies to take up the works as per GOMs. No. 102, Dt. 16-03-2004.

Interested Consultants/ Companies to obtain RFP document from Municipal Corporation, Eluru on payment of Rs. 3,000/- in the shape of demand draft on or before 14-03-2023 up to 4.00 P.M and submit the sealed tenders along with required documents before 4.00 P.M on Dt. 16-03-2023.

The Commissioner reserved the rights to accept or reject any or all offers without assigning any reason therefore.

Sd/- **COMMISSIONER,** MUNICIPAL CORPORATION, ELURU

PUBLIC NOTICE FOR CLOSURE OF BRANCH

Dear Stakeholders, Thank You for your trust in Orange Retail Finance India Private Limited (ORFIL) and for choosing ORFIL as your preferred Neighbourhood Financier. We wish to inform that we are closing our below mentioned Branches in Andhra Pradesh for ease of business operations with effect from **31st May 2023.**

1. 1st Floor, Door No.23B/4/61, Subbama Devi School Road, RR Pet, Eluru, West Godhavari, Andhra Pradesh - 534 002.
2. Shop 1&2, 2nd Floor, Skanda shopping Mall, Near Congress Office, Old Chand Talkies, Kurnool, Andhra Pradesh – 518001.
3. 1st Floor, Door No.12-4-23/6&23-7, G.T.Road, Srikakulam, Andhra Pradesh-532001.

All Customer Accounts handled by our Eluru Branch will be automatically transferred to our Vijayawada Branch located at Door No.52-1/1-C, Veternary Colony, Eluru Road, Service Road, Vijayawada, Andhra Pradesh – 520008 and All Customer Accounts handled by our Kurnool Branch will be automatically transferred to our Ananthapur Branch located at 2nd Floor, Door No.14/228, Kamala Nagar, Near Varun Hospital, Ananthapur, Andhra Pradesh– 515 001 and All Customer Accounts handled by our Srikakulam Branch will be automatically transferred to our Visakhapatnam Branch located at 1st Floor, Coastal Heights, Door No.49-24-62, Shankaramatam Road, Visakhapatnam, Andhra Pradesh - 530 016.

In case of any query please reach out to the below-mentioned personnel:-

Name of the Contact Person	Praveen kumar kodandan
Contact No:	97033 33001
Email ID:	praveenkumar.k@orangeretailfinance.com
Branch Address of the Contact Person	1st Floor, Door No. 22-2-11-10-1, Renigunta Road, Tirupathi, Andhra Pradesh- 517501.

All the Terms and Conditions of your loan remains unchanged.
Thank You for choosing Orange Retail Finance India Private Limited as your mobility and livelihood partner.

Registered Office: No. 4/363, 2nd Floor, Kandhanchavadi, Old Mahabalipuram Road, Chennai – 600096. Tel: 9585890000
Email: customercare@orangeretailfinance.com
CIN: U65191TN1989PTC018026

In the Court of the Principal Junior Civil Judge, Rajamahendravaram
O.S. 687/2022

Between:
Gandepudi Leela Bala Ram ...*Plaintiff*
AND
1. Pusuluri Uday Kishore, S/o. Venkateswara Rao, Employee, D.No. 23A-3-90, Gorakshna Samithi Street, Opp: Dhana Lakshmi Bank, Eluru, W.G.Dist., A.P., Eluru J.C.J. ...*Defendant*

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పై దావా మీ హాజరు నిమిత్తం **ది. 20-3-2023 నాటికి వాయిదా అయియున్నది. ఆరోజు ఉదయం 10.30 ని॥** లగాయితు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల అభ్యంతరములు పై కోర్టు వారితో మనవి చేసుకోవలెను. లేనియెడల పై గ్రంథం మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)
ఇంద్రగంటి విశ్వనాథం
రాజమహేంద్రవరం వాది తరపు అడ్వకేటు
ది.26-2-2023 సెల్: 9849579614

పత్రికా ప్రకటన
In the Court of the 3rd Addl. District & Session Judge, Bhimavaram
O.S. No. 38/2022

Plaintiff: Angara Rambabu
AND
Defendant:
Gamini Raju, S/o. Satyanarayana, R/o. Flat No. R/o. 202, D.No. 22-13-2, 22nd Ward, D.N.R. College Road, Bhimavaram, West Godavari District.

పై నెంబరు దావా వాది ప్రతివాదిపై దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ఎన్ని పర్యాయములు సమన్లు మీకు పంపించినను ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొని యుండుటలేదు. అనేక పర్యాయములు పోస్టల్ ద్వారా కూడా పంపినను మీరు తీసుకొనుట లేదు. అందువలన మీరు **ది. 09-3-2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి పై కోర్టు వారి ఎదుట మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. అట్లు హాజరు కానిచో మీ పరోక్షంలో సదరు దావా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయునది.

వాయిదా తేదీ: 09-3-2023

P.RAJA RAO
భీమవరం Advocate, Bhimavaram
ది.28-2-23 Cell: 9440130111

మహారాజశ్రీ భీమవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 96/2022

వాది: నక్కెళ్ళ మాధురి
ప్రతివాద్లు: గాజుల పద్మజ వగైరా
2వ ప్రతివాది అడ్రస్సు:
Gajula Srinivas,
S/o. late Jayaram,
R/o. Flat No. 209,
Sivaki Heights Apartment,
Sanjana Estates,
Gollalakoderu, Palakoderu Mandalam.

పై నెంబరు దావాలో 2వ ప్రతివాదికి కోర్టు ద్వారా, పోస్టు ద్వారా దావా సమన్లు ఎన్ని పర్యాయములు పంపించినప్పటికి ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక Avoid చేయుచున్నారు. సదరు 2వ ప్రతివాది హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు **ది. 27-3-2023 సం॥ తేదీకి వాయిదా వేసినారు. సదరు వాయిదా రోజున ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, అద్వకేటు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల 2వ ప్రతివాది పరోక్షమున ఈ దావా తీర్మానించబడును.

B.TRIMURTHULU
Advocate, Bhimavaram
Cell: 9484699999

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఏలూరు
ఐ.ఎ. నం. 415/2022, ఐ.ఎ. నం. 416/2022 మరియు ఐ.ఎ. నం. 417/2022
ఒ.యస్. నం. 397/2016

బిట్వీన్:
వీరమల్లు భారతీ జ్యోతి **–పిటీషనరు/వాది**
మరియు
కటికర్ల రామచంద్రరావు వగయిరాలు
–రెస్పాండెంట్సు/ప్రతివాదులు

పిటీషనరు దాఖలు చేసిన పబ్లికేషన్

పై నంబర్లు గల 3 పిటీషన్స్‌లో 7వ రెస్పాండెంటు అయిన కటికర్ల రామలక్ష్మి, W/o. లేటు చెంచయ్య, చాకలి బజార్, హైస్కూల్ రోడ్డు, కామవరపుకోట, కామవరపుకోట మండలం, ఏలూరు జిల్లా వారికి **ది. 10-3-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టులో స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరయి తమ ఆక్షేపణలు తెలియపర్చుకొనవచ్చును. లేని ఎడల సదరు 3 పిటీషన్స్ తమ పరోక్షమున విచారణ చేయుదురని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

ఆవుల జగన్మోహనరావు
పుప్పాల రామకృష్ణ
ఏలూరు అడ్వకేట్స్, అశోక్‌నగర్
ది.28-2-23 ఏలూరు, ఏలూరు జిల్లా

మహారాజశ్రీ భీమవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. 1531/2022 in O.S. No. 96/2022

పిటిషనరు/వాది: నక్కెళ్ళ మాధురి
రెస్పాండెంట్లు/ప్రతివాద్లు: గాజుల పద్మజ వగైరా
2వ రెస్పాండెంట్ అడ్రస్సు:
Gajula Srinivas, S/o. late Jayaram,
R/o. Flat No. 209,
Sivaki Heights Apartment,
Sanjana Estates,
Gollalakoderu, Palakoderu Mandalam.

పై నెంబరు పిటిషనులో 2వ రెస్పాండెంట్‌కి కోర్టు ద్వారా, పోస్టు ద్వారా నోటీసులు ఎన్ని పర్యాయములు పంపించినప్పటికి ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక Avoid చేయుచున్నారు. సదరు 2వ రెస్పాండెంట్ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు **ది. 27-3-2023 సం॥ తేదీకి వాయిదా వేసినారు. సదరు వాయిదా రోజున ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, అద్వకేటు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల 2వ రెస్పాండెంట్ పరోక్షమున ఈ పిటిషను తీర్మానించబడును.

B.TRIMURTHULU
Advocate, Bhimavaram
Cell: 9484699999

ఒరిజినల్ వీలునామా డాక్యుమెంట్ పోయినది

ఉందుర్తి సువర్ణమ్మ, భర్త: చిన్నారావు గారి ఒరిజినల్ వీలునామా డాక్యుమెంట్ నెంబర్ 132/1990 గల వీలునామా పోయినది. గ్రామం: తణుకు పట్టణం, వార్డ్ 6, బ్లాక్: 20, ఇంటి నం: 15–20–16, సర్వే నెం: 137/1ఏ, ఉత్తరం సరిహద్దులో ఉంది, మునిసిపల్ రోడ్ 25.6 అడుగులు. దక్షిణం: మున్సిపల్ 25.6 అడుగులు. తూర్పు: ఉండ్రాజవరపు రామస్వామి 27 అడుగులు. పడమర: కారుమంచి నరసయ్య & అంతర్వేది 27 అడుగులు. ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రస్‌కు అందించగలరు.

పార్టీ వివరములు:
ఉందుర్తి ప్రసన్నకుమార్, తండ్రి: చిన్నారావు, 6వ వార్డు, డోర్ నెం. 15–20–16, పాత ఊరు తణుకు, పశ్చిమగోదావరి జిల్లా.

యు.బి.రాజేంద్రప్రసాద్, అడ్వకేట్
తణుకు బార్ అసోసియేషన్,
తణుకు, సెల్: 9502355878

ప్రకటన

నా క్లయింటు పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు నగరం, శనివారపుపేట గ్రామ కాపురస్తులైన **నడిగంట్ల సత్యనారాయణ (లేటు) గారి కుమారుడు నడిగంట్ల సూర్యనారాయణ అలియాస్ ఆంజనేయులు గారు** నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా–

నా క్లయింటు నడిగంట్ల సూర్యనారాయణ గారు, నడిగంట్ల ఆంజనేయులు అని కూడా పిలువబడుచున్నారు. సదరు రెండు పేర్లు నా క్లయింటునకు చెందినవని తెలియజేయుచున్నాను. మరియు సదరు (లేటు) నడిగంట్ల సత్యనారాయణ గారికి నా క్లయింటు అనగా నడిగంట్ల సూర్యనారాయణ గారు రెండవ కుమారుడై ఉన్నారు. మరియు మొదటి కుమారుడు నడిగంట్ల శ్రీనివాసరావు అయి ఉన్నాడు. నా క్లయింటు డి.సి.బి. బ్యాంక్ లిమిటెడ్, ఏలూరు బ్రాంచ్ నందు తనకు చెందిన జాయింటు ఆస్తి డాక్యుమెంట్ నెం. 1280/2000, తేది. 26-02-2000ని సదరు బ్యాంకునకు కుదువపెట్టి లోను తీసుకొనుచున్నాడు. సదరు నా క్లయింటు పేరు విషయంలో గాని, సదరు ఆస్తి తాకట్టు విషయంలో గాని ఎవరికైనను ఏవిధమైన అభ్యంతరములు ఉన్న యెడల ఏడు (7) రోజులలోగా నాకు లిఖితపూర్వకముగా తగిన ఆధారములతో తెలియజేయగలరు. అట్లు కానిచో, నా క్లయింటు యధావిధిగా సదరు బ్యాంకు నుండి లోను పొందగలడు. తదుపరి వచ్చిన క్లయిములు నా క్లయింటును బైండ్ ఓవర్ చేయజాలవు.

కె.వి.పి.మాధవరావు, అడ్వకేట్ & నోటరీ
అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్
స్థలం: ఏలూరు ఏలూరు కోర్టు సెంటర్
తేది:28-02-2033 సెల్: 9440111033

ఒరిజినల్ లింకు దస్తావేజులు పోయినవి

కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, బాపులపాడు గ్రామం, గుడివాడ రోడ్డు, డోర్ నెం.9-10రు కాపురస్తురాలు నరికిమిల్లి సత్యనారాయణగారి భార్య నరికిమిల్లి నాగలక్ష్మి కుమారి వయస్సు 54 సం॥లు పై అడ్రస్‌లో నివాసముంటున్న నేను ది.15-2-2017వ తేదీన దబ్బాడ వెంకటమ్మ గారి వలన పెదపాడు మండలం, ఏపూరు గ్రామ రీ.స. 242-4 రు దాఖలా చ.గ. 193.6 ల నివేశన స్థలము, అందుగల డోర్ నెం.9-11 ఆర్.సి.సి. భవనము వగైరాల సహా కొనుగోలు చేసుకొని నా పేరున శ్రీ వట్లూరు స.రి.లో ద.నెం. 273/2017 రుగా రిజిష్ట్రీ పొంది అట్టి ఆస్తి నేటి వరకు నా స్వాధీన హక్కుభుక్తములలో వుండియున్నది. నా దస్తావేజుకు లింకు దస్తావేజు నెం. 3349/2010 రును, అట్టి దస్తావేజుకు లింకు దస్తావేజు నెం.7957/2006రు మరియు, సదరు నెం. 7857/ 2006రుకు లింకు దస్తావేజు 836రుగా నాకు అందజేయటం జరిగియున్నది. అట్టి 7957/2006, 836రుగా గల లింకు దస్తావేజులను ది. 11-02-2023వ తేదీన నా బైక్ ట్యాంక్ కవర్‌లో పెట్టుకొని నూజివీడులో లాయరుగారి వద్దకు వెళ్ళుచుండగా మీర్జాపురం దాటిన తర్వాత ట్యాంక్ కవర్‌లో పెట్టుకొన్న కవర్ దస్తావేజు ఎక్కడో జారిపోయినట్లు గమనించి నేను వెంటనే వెనుకకు తిరిగి నేను వచ్చిన మార్గములో రోడ్డుకు ఇరువైపులా వెతికినాను, అటుగా వస్తున్న వారిని అడిగినన్నూ ఎంత వెతికినన్నూ దొరికి యుండలేదు. అప్పటి నుండి ఎంత వెతికినన్నూ నా యొక్క ఒరిజినల్ లింకు దస్తావేజు కనిపించలేదు. కావున సదరు ఒరిజినల్ రెండు లింకు దస్తావేజులు నెం. 7957/2006, 836 ఎవరికైనా దొరికిన యెడల క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరని కోరుతున్నాను.

ఇట్లు
నరికిమిల్లి నాగలక్ష్మి కుమారి,
భర్త : నరికిమిల్లి సత్యనారాయణ, డోర్ నెం.9-10రు
బాపులపాడు గ్రామం, గుడివాడ రోడ్డు,
బాపులపాడు మండలం, కృష్ణాజిల్లా,

మహారాజశ్రీ ఏలూరు 1వ అదనపు జిల్లా కోర్టు, ఏలూరు

ఇ.పి. నెం.421/2020 ఇన్ ఎ.ఆర్.సి. నెం.24/2020
Between :
మెస్సర్స్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, తాడేపల్లి గూడెం - డి.హెచ్.ఆర్
మరియు
తన్నేడి నాగ వెంకట మణికుమార్ మరియు ఇతరులు - జె.డి.ఆర్స్

యిందు పై నెంబరు ఇ.పి. గ్రంధములో ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని పై కోర్టులో వేలం వేయబడును. యావన్మంది పాటలో పాల్గొనవచ్చును. వేలం ది.16.03.2023వ తేదీన ఉదయం గం.10.30ని॥లకు పై కోర్టు వారి యెదుట వేలం వేయబడును. పబ్లికేషన్ ద్వారా తెలియపరచడమైనది.

షెడ్యూలు

West Godavari District, Tadepalligudem Sub-District, Tadepalligudem Mandal, Padala Village accounts, R.S. No.23/2 out of total extent Ac.0.35 cents southern side an extent of Ac.0.17 1/2 cents in which South-West Corner an extent of 182.0 sq. yds. or 151.0 sq. mtrs. of site together with RCC building bearing Assessment No.23 is measured and bounded by : East : Site of P. Satyanarayana 36.9 ft., West : Road 42.0 ft., North : Site of P. Appa Rao 44.0 ft., South : House of Maddukuri Ratna Rao 39.3 ft. Total extent in the above boundaries 182.0 sq. yds. is equivalent to 151.0 sq. mtrs. with all easementary rights over the schedule property.

DHR Value : Rs.20,00,000/-
Amin Value : Rs.17,00,000/-
Place : Eluru Date : 28.02.2023
MUNTA SATISH, Advocate, Eluru.

మహారాజశ్రీ భీమవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. 472/2022 in O.S. No. 48/2012

పిటిషనర్లు:
వీరవల్లి నరశింహులు (వాది) and 4 others
రెస్పాండెంట్లు:
వీరవల్లి జానకిరామారావు and others
6వ రెస్పాండెంటు:
వీరవల్లి నాగేశ్వరరావు, S/o. late విశ్వనాథం, వయస్సు 30 సం॥లు, C/o. బత్తాయితోట, తుని, తుని మండలం, తూ॥గో॥జిల్లా T.JCJC.
7వ రెస్పాండెంటు:
వీరవల్లి దుర్గారావు, S/o. late విశ్వనాథం, వయస్సు 28 సం॥లు, Near: పెద్దింట్లమ్మ గుడి, డోరు నెం. 13-65, బంటుమిల్లి, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

పై నెంబరు I.A. 472/2022 లో 6, 7 రెస్పాండెంట్లకు శ్రీ కోర్టు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపించినప్పటికిన్నీ సదరు 6, 7 రెస్పాండెంట్లు ఉద్దేశ్యపూర్వకంగా నోటీసులు తీసుకోకుండా Avoid చేయుచున్నారు. కావున సదరు 6, 7 రెస్పాండెంట్లు **ది. 09-3-2023 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని హాజరు కావలెను. లేని ఎడల సదరు 6, 7 రెస్పాండెంటుల పరోక్షమందు సదరు పై నెంబరు I.A. తీర్మానించబడును.

K.SOMA SEKHARA PRASAD
భీమవరం Advocate, Bhimavaram
ది.24-2-2023 Cell: 9848777584